తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
14 అక్టోబర్ 2025
సంపుటి 56
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, శేరిలింగంపల్లి ప్రజలకు
13 వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
13th ANNIVERSARY CELEBRATIONS
SPECIAL OFFERS
బిర్యాని ఐటమ్స్‌కు కూల్‌డ్రింక్స్ ఫ్రీ
నాన్‌వెజ్ కర్రీస్‌కి చపాతీలు ఫ్రీ
Note: Offer Validity From 10-10-2025 to 17-10-2025
MRCB® NON-VEG SUPER MARKET
TAKE AWAY - EAT AWAY
చందానగర్
మావద్ద: ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ కూడా లభించును.
Beside Lingampally Bus Stop Main Road, CHANDANAGAR, Hyd-50.
For More Details Contact : 9697979745
T.S. RAO-8686864445 | M.M. RAO-8341954828

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ
# సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు 60 కోట్లు కేటాయింపు
**- సీఎం రేవంత్**



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 13
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. హాస్టళ్లకు కేటాయించిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. "విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలి. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి. దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలి. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలి. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలి. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలి.." అని ఆయన స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు, సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, నిర్మాణ ఖర్చులు, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపుకు.....

02

### వరంగల్ కలెక్టరేట్‌లో.. మహిళా ఉద్యోగిపై లైంగిక దాడికి యత్నం

- అత్యాచార యత్నం చేసిన ఎస్టాబ్లిష్మెంట్ విభాగం సీనియర్ అసిస్టెంట్
- బాధితురాలి ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
- నిందితుడిని సస్పెండ్ చేసిన కలెక్టర్

02

### భర్తను తలుచుకుని కంటతడి పెట్టిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత

- రహమత్ నగర్ బహిరంగ సభ వేదికపై ఉద్వేగానికి లోనైన మాగంటి సునీత
- నియోజకవర్గ ప్రజలు తమను సొంత కుటుంబంలా భావిస్తున్నారని వ్యాఖ్య
- ప్రజలను గోపీనాథ్ తన కుటుంబ సభ్యులుగా చూసుకునే వారని వ్యాఖ్య

02

### క్యూనెట్ మరో ప్రాణం తీసింది..
- సిద్దిపేట యువకుడి ఆత్మహత్యపై సజ్జనార్ ఆవేదన

- సిద్దిపేట జిల్లాలో క్యూనెట్ మోసానికి యువకుడి ఆత్మహత్య
- వర్గల్ మండలం వేలూరుకు చెందిన హరికృష్ణగా గుర్తింపు
- ఘటనపై ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ తీవ్ర ఆవేదన
- క్యూనెట్ వంటి సంస్థలు సమాజానికి పెను ముప్పు అని హెచ్చరిక
- కేసులో వేగంగా దర్యాప్తు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

02

## ఓట్ల చోరీపై ఎన్నికల సంఘానికి
# కేటీఆర్ ఫిర్యాదు

**ఓట్ల చోరీపై మూడు విజ్ఞప్తులు చేసిన కేటీఆర్**

**వెంటనే పూర్తిస్థాయి విచారణ జరగాలన్న కేటీఆర్**

**క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్న కేటీఆర్**




తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) ఓట్ల చోరీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేసిన కేటీఆర్, ఎన్నికల సంఘానికి మూడు విజ్ఞప్తులు అందజేశారు. ఓట్ల చోరీపై వెంటనే పూర్తిస్థాయి విచారణ జరగాలని, క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు విచారణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అక్కడ ఓట్ల చోరీ అని గగ్గోలు పెడుతున్నారని, తెలంగాణలో మాత్రం వారే దొంగ ఓట్లతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, విచారణ కోరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 20 వేల వరకు దొంగ ఓట్ల కోసం ప్రణాళికలు రచించిందని ఆయన ఆరోపించారు.

నియోజకవర్గంలో ఒక ఇంట్లో 250 ఓట్లు, మరో ఇంట్లో 180, ఇంకొక ఇంట్లో 80, మరొక ఇంట్లో 90 ఓట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ఒక ఇంట్లో 24 ఓట్లు ఉన్నాయని తనిఖీకి వెళ్లినప్పుడు, వారంతా ఎవరో తనకు తెలియదని ఇంటి యజమాని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అక్కడకు వెళ్లి చూస్తే అవన్నీ దొంగ ఓట్లు అని తేలిందని ఆయన అన్నారు.

### జూబ్లీహిల్స్ లో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

- ఊపందుకున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హడావుడి
- తొలిరోజు నామినేషన్లు వేసిన 10 మంది అభ్యర్థులు
- ఈరోజు నామినేషన్ల ప్రక్రియకు దూరంగా ఉన్న ప్రధాన పార్టీలు




తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్13 : జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా మొదలైంది. తొలి రోజే పది మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అయితే, ఆసక్తికరంగా ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులెవరూ మొదటి రోజు తమ నామినేషన్లను సమర్పించకపోవడం గమనార్హం. తొలిరోజు బరిలోకి దిగిన 10 మందిలో ఇద్దరు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి ఉండగా, మిగిలినవారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. తెలంగాణ పునర్నిర్మాణ సమితి తరఫున పూస శ్రీనివాస్, నవతరం పార్టీ అభ్యర్థిగా అర్వపల్లి శ్రీనివాసరావు తమ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇక స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిసిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం చిన్న పార్టీలు, స్వతంత్రుల హడావుడితో మొదలైన నామినేషన్ల ప్రక్రియ, రానున్న రోజుల్లో మరింత వేడెక్కనుంది.

## కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి

- తానేమిటో అందరికీ తెలుసన్న మంత్రి
- తనపై ఫిర్యాదు చేయడానికి అసలు ఏముందని ప్రశ్న
- సహచర మంత్రులు ఫిర్యాదు చేశారనంటే నమ్మబుద్ధి కావడం లేదని వ్యాఖ్య



2

## జూబ్లీహిల్స్ లో 300 నామినేషన్‌లు వేస్తాం..
### - రేవంత్ ప్రభుత్వానికి మాల జేఏసీ హెచ్చరిక




2

## ఆ రూ.3 లక్షలు తిరిగి ఇచ్చేలా ఆదేశించండి
### - మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్

- టెండర్ దక్కని వారికి డబ్బు తిరిగి వచ్చేలా ఆదేశించాలని కోరిన పిటిషనర్
- లాటరీలో దుకాణం దక్కకపోతే ఆ మొత్తం ఆబ్కారీ శాఖకే వెళుతుందన్న పిటిషనర్
- మద్యం పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరిన పిటిషనర్



2

# బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు 60 కోట్లు కేటాయింపు

మొదటిపేజీ తరువాయి..

అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని సీఎం రేవంత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ లని ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ఆదేశించారు. సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) : మంత్రి కొండా సురేఖతో విభేదాలపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. మేడారం జాతర కాంట్రాక్టు పనులను పొంగులేటి తన సొంత కంపెనీకి ఇచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కొండా దంపతులు ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పొంగులేటి స్పందిస్తూ వివరణ ఇచ్చారు.

తన గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. తాను రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయడానికి అసలు విషయమేముందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఇద్దరూ సమ్మక్క, సారక్కల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

మేడారం అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటామని అన్నారు. ఎంత ఖర్చైనా మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

# క్యూనెట్ మరో ప్రాణం తీసింది..

## సిద్దిపేట యువకుడి ఆత్మహత్యపై సజ్జనార్ ఆవేదన

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) :

మోసపూరిత మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థ క్యూనెట్ మరో యువకుడి ప్రాణాన్ని బలిగొంది. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన హరికృష్ణ అనే యువకుడు క్యూనెట్ వలలో చిక్కుకుని బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ, "క్యూనెట్ వంటి గొలుసుకట్టు సంస్థలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అధిక లాభాల ఆశ చూపి యువతను ఆర్థికంగా నాశనం చేసి, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇది సమాజానికి పెను ముప్పు" అని హెచ్చరించారు. ఇలాంటి మోసపూరిత సంస్థల బారిన పడి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.






హరికృష్ణ ఆత్మహత్య కేసులో సిద్దిపేట కమిషనరేట్ పోలీసులు చేపట్టిన దర్యాప్తును సజ్జనార్ ప్రశంసించారు. ఈ కేసులో వేగంగా స్పందించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడంపై పోలీసులకు అభినందనలు తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే దిశగా పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

గతంలో వీసీ సజ్జనార్ ఇలాంటి అనేక మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై ఉక్కుపాదం మోపిన విషయం తెలిసిందే. యువత, నిరుద్యోగులు సులభంగా డబ్బు సంపాదించవచ్చనే మాయమాటలను నమ్మి ఇలాంటి స్కీముల్లో చేరి జీవితాలను నాశనం చేసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ లో 300 నామినేషన్‌లు వేస్తాం..

## - రేవంత్ ప్రభుత్వానికి మాల జేఏసీ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) : ఎస్సీ వర్గీకరణ విధానంపై మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తీవ్ర నిరసనకు సిద్ధమైంది. ఈ విధానం వల్ల తమ సామాజికవర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో ఏకంగా 300 మందితో నామినేషన్లు వేయించనున్నట్లు సంచలన ప్రకటన చేసింది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తమ ఆవేదనను ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఈరోజు నిర్వహించిన సమావేశంలో మాల



జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ మాట్లాడారు. గత ఐదు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎస్సీ వర్గీకరణ విధానం వల్ల గ్రూప్-3లోని 25 మాల కులాలకు విద్య, ఉద్యోగ, పదోన్నతుల్లో తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల అధ్యక్షులకు వినతి పత్రాలు ఇచ్చినా ఎవరూ స్పందించలేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలను అన్ని రంగాల్లో నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మందాల భాస్కర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ శాతం పెంచడంతో పాటు, మొదటి 20 రోస్టర్ పాయింట్లలో రెండు కేటాయించాలని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి నాంది పలకాలని ఆయన మాల సమాజానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓటమికి కంకణం కట్టుకుంటామని హెచ్చరించారు. మాలల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించకపోతే, కాంగ్రెస్ పార్టీ అంతమే తమ పంతంగా నిరసన యుద్ధాన్ని కొనసాగిస్తామని మందాల భాస్కర్ స్పష్టం చేశారు.

# వరంగల్ కలెక్టరేట్‌లో.. మహిళా ఉద్యోగిపై లైంగిక దాడికి యత్నం




మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) : ప్రజలకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వ కార్యాలయంలోనే ఓ అధికారి దారుణానికి ఒడిగట్టాడు. తోటి మహిళా ఉద్యోగిపై లైంగిక దాడికి ప్రయత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఆరోపణలపై ఎస్టాబ్లిష్మెంట్ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ను జిల్లా కలెక్టర్ తక్షణమే సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే, రెండు రోజుల క్రితం కలెక్టరేట్ ప్రాంగణంలోనే నిందితుడైన సీనియర్ అసిస్టెంట్.. తనతో పాటే పనిచేసే మహిళా సిబ్బందిపై అఘాయిత్యానికి ప్రయత్నించాడు. అతని బారి నుంచి చాకచక్యంగా తప్పించుకున్న బాధితురాలు నేరుగా సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు నిందితుడిపై లైంగిక వేధింపులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఫణికుమార్ తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి నిందితుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, కలెక్టరేట్ వంటి కీలకమైన ప్రదేశంలో ఒక అధికారి ఇంతటి దారుణానికి పాల్పడటం వెనుక ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయని తోటి మహిళా ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. గత నెలలో ఇలాంటి వేధింపుల ఆరోపణలు వచ్చిన మరో ఉద్యోగిని కేవలం బదిలీ చేసి చేతులు దులుపుకొన్నారని వారు గుర్తుచేస్తున్నారు. ఈ తాజా ఘటనతో కలెక్టరేట్‌లోని మహిళా సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు.

# భర్తను తలుచుకుని కంటతడి పెట్టిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన భర్త మాగంటి గోపీనాథ్‌ను తలుచుకుని కంటతడి పెట్టారు. రహమత్‌నగర్‌లో జరిగిన నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో వేదికపై ఆమె ప్రసంగిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలు తమ కుటుంబాన్ని సొంత కుటుంబంగా భావిస్తున్నారని ఆమె అన్నారు. ఆమె ప్రసంగిస్తుండగా అభిమానులు 'జై గోపీనాథ్' అంటూ నినాదాలు చేశారు. "గోపన్న అంటేనే జనం.. జనం అంటేనే గోపన్న. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను గోపీనాథ్ కుటుంబ సభ్యులుగా భావించేవారు. ఈరోజు ఆయన కోసం కుటుంబం తరలి వచ్చింది. ఆయన పైనుండి చూస్తూనే ఉంటారు. మనమందరం కలిసి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళదాం. నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా భావించండి. గోపీనాథ్ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించేవారు" అని ఆమె పేర్కొన్నారు.




# ఆ రూ.3 లక్షలు తిరిగి ఇచ్చేలా ఆదేశించండి

## - మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్



మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) తెలంగాణ రాష్ట్రంలో నూతన మద్యం విధానంపై రాష్ట్ర హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. మద్యం దుకాణాల కోసం టెండర్ దాఖలు చేసినప్పుడు చెల్లించిన మొత్తం ఆబ్కారీ శాఖకే వెళుతుందని, టెండర్ పొందని వారికి ఆ డబ్బు తిరిగి వచ్చేలా ఆదేశించాలని కోరుతూ అనిల్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. మద్యం టెండర్ కోసం ఒక్కో దరఖాస్తుకు రుసుముగా రూ. 3 లక్షలు నిర్ణయించారని, లాటరీలో మద్యం దుకాణం దక్కని పక్షంలో ఆ మొత్తం ఎక్సైజ్ శాఖకే చెందుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేలా సంబంధిత శాఖను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. అంతేకాకుండా, మద్యం విధానంపై జారీ చేసిన జీవోను రద్దు చేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై స్పందించిన ఉన్నత న్యాయస్థానం, ఎక్సైజ్ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# ముదిరెడ్డి వెంకట్ రెడ్డి ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 13, తరంగాలు : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రంకు చెందిన ముదిరెడ్డి వెంకట్ రెడ్డి తల్లి నర్సమ్మ సోమవారం పరమపదించారు. ఈనేపథ్యంలో ముదిరెడ్డి వెంకట్ రెడ్డినీ కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,లు పరామ ర్శించారు. వారితోపాటు మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,గోపాల్ రెడ్డి,సంకేపెల్లి శ్రీనివాస్ రెడ్డి,పోకల శ్రీనివాస్,ముదిరెడ్డి రగోతం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన చెన్నారావుపేట మండల రిపోర్టర్స్



తరంగాలు అక్టోబర్ 13 చెన్నారావుపేట : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం నాడు చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ రిపోర్టర్స్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని హన్మకొండ లోని తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. అనంతరం దివంగత దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుభాన్, వీరారెడ్డి, రమేష్ యాదవ్, కూస సుదర్శన్, అమృనాయక్, బుచ్చిరెడ్డి, రాజు, రజాకర్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

# సొంటి రంజిత్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ,అక్టోబర్13,తరంగాలు : టీ.పి.సి.సి.నెక్కొండ మండలసభ్యులు, నెక్కొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సొంటిరెడ్డి.రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం వారి నివాసం వద్ద చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భూక్యా.గోపాల్ నాయక్ తో. కలిసి నివాళులు అర్పించి రంజిత్ రెడ్డిని ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టె.తిరుపతి రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు. మధుసూదన్ రెడ్డి , చెన్నారావుపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సంపత్ రెడ్డి , నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నే బోయిన .రమేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది.నారాయణ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువ నాయకుడు.వట్టె. శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి

- ❖ అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్న లను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్.13, తరంగాలు : కేసముద్రం మండలలో ఆదివారం రాత్రి పడ్డ అకాల వర్షానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. వారితోపాటు మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులున్నారు.

# సుశ్రీత్ దరహాస్ మరణం బాధాకరం

### - సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్

- లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను ను పరామర్శించిన సమ్మయ్య గౌడ్







కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్. 13, తరంగాలు: కేసముద్రం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను-కవిత ల కుమారుడు సుశ్రీత్ దరహాస్(ధోని) అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి సుశ్రీత్ ధరహాస్ చిత్ర పటం వద్ద నివాళులర్పించి అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, కాలనీవాసులు అందే గురువయ్య,మేడి సుధాకర్,సారంపల్లి పెద్ద వెంకట్ రెడ్డి,భానోత్ కిషన్ నాయక్,శీలం నవీన్,యూత్ కమిటీ సభ్యులు అందే అనిల్, అందే సునీల్,మట్టే రాఘవ,మేడి నవీన్, మేడి మోహన్,మట్టే ఉదయ్,అందే చింటూ, అందే నవీన్,దడిపల్లి యాకూబు,కంటిపూడి కవిత,గడి పెల్లి ఉమా, అందే లక్ష్మి,మట్టే పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### - ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్,ప్రతినిధి, అక్టోబర్.13,తరంగాలు సోమవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ నియోజక వర్గానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు కానీ ఇరిగేషన్ శాఖ పై దృష్టి సారించలేదు.కనీసం ఇరిగేషన్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయలేదు.కానీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యేగ గెలిచినప్పటి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ లు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఇదే క్రమంలో నీటి పారుదల శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి మహబూబాబాద్ రికార్డు



బ్రేక్ చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. గతంలో నిర్మించిన కెనాల్ లో డిబిఎం కెనాల్ పూడికతో నిండి చెట్ల పొదల ముళ్ళ పోదలతో నిండిపోయి డిబిఎమ్ కెనాల్ ద్వారా నీరు వెళ్లకుండా ఇబ్బందులకు గురవుతుందని ఇకనుండి కెనాల్ లో పూడిక నిలువలు ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారూ. అలాంటి ఘటనలు పునరావృతం అయితే అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ వరస రివ్యూలు అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే గారు చేస్తున్న కృషి పట్ల మహబూబాబాద్ నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్సీ రామకృష్ణ,ఈఈ వీరస్వామి, ఈఈ అప్పయ్య, ఏఈఈ శ్రావణి పాల్గొన్నారు...

# పాత్రికేయుడికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

### - గుండె చికిత్స చేసుకున్న పాత్రికేయుడికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ వన్నాల వెంకట రమణ



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 13, తరంగాలు : ఇటీవల గుండె చికిత్స చేయించుకున్న పాత్రికేయుడికి వ్యాక్ ఫౌండేషన్ ద్వారా వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆర్థిక సహాయం అందజేశారు .వరంగల్ నగరంలోని 39 వ డివిజన్ కు చెందిన సాక్షి పత్రిక విలేకర్ బుసరపు వెంకటేశ్వర్లు గత 3 నెలల క్రితం గుండె చికిత్స (స్టంట్) చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వ్యాక్ ఫౌండేషన్ ద్వారా రూ.12 వేలు చెక్కును పాత్రికేయుడికి అందజేశారు.ఈ సందర్బంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ నా సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వ్యాక్ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల కు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా వర్దన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో సుమారు 600 కుటుంబాలకు నెలకు 10 కిలోల ఉచిత బియ్యం అందించడం తో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలు, పేద పిల్లల చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖీల వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ , కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి, బీజేపీ నాయకులు అంకాల జనార్దన్ , ఇరుముల అరుణ్, దోమల భవాని శంకర్ పాల్గొన్నారు.

# చెన్న సాంబమూర్తిని పరామర్శించిన వన్నాల వెంకట రమణ



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 13,తరంగాలు : ఇటీవల గుండె చికిత్స చేయించుకున్న చెన్న సాంబమూర్తి ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పరామర్శించారు.వరంగల్ -ఎల్ బి నగర్, 21 డివిజన్ కు చెందిన చెన్న సాంబమూర్తి కి ఇటువల గుండె చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ బాధితుడి స్వగృహానికి వెళ్లి సాంబమూర్తి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి , బూత్ అధ్యక్షులు వంగరి ప్రదీప్ , దోమల భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ : పేద విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్షిప్ స్టడీ మెటీరియల్స్ ఉచిత పంపిణీ

- మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా పేద విద్యార్థులకు చేయూత



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్.13, తరంగాలు : మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమంలో భాగంగా, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్షిప్ పరీక్షా స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు మాట్లాడు తూ ప్రతి సంవత్సరం మా విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ పలు కార్యక్రమాలు, పుస్తకాల పంపిణీ, మొక్కల నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం" అని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శాస్త్రవేత్త మోహన్ గారి మార్గదర్శకత్వంలో, సంస్థ 2010 సంవత్సరం నుండి గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు అందిస్తూ, వారి కలలను నిజం చేసేందుకు కృషి చేస్తోంది. విద్యార్థులు ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ గైడెన్స్ కోసం వాట్సాప్ నంబర్ 7892782387 ద్వారా సంప్రదించవచ్చు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు జి శ్రీనివాస్, బి విజయ్ చందర్, జి కృష్ణవేణి, జి కుమారస్వామి, బి మాధన్ మోహన్, ఆర్ యాదగిరి, కె శ్రీనివాస్, ఎల్ బద్రసింగ్, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ



జిల్లా ఉపాధి అధికారి టి. రజిత

మహబూబాబాద్, ప్రతినిధి అక్టోబర్.13, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, శ్రీనివాస నర్సరీ , మహబూబాబాద్ మరియు మారుతీ ఆగ్రోటేక్, మహబూబాబాద్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అడ్వైజరీ, గ్రూప్ లీడర్స్ పోస్టులకు 10 వ తరగతి ఉత్తీర్ణతతో 18 నుండి 35 సంవత్సరాల మద్య వయసు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు వారి స్వంత మండలాలలో పనిచేయుటకు అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 15.10.2025 న జిల్లా ఉపాధి కార్యాలయంలోజాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 15.10.2025 న ఉదయం 10.30 గం. ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకుజిల్లా కలెక్టరేట్ లోని రెండవ అంతస్తు రూం.నెం. 25 లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని అధికారి కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా అధికారి పేర్కొన్నారు.

# చేగొమ్మలో అధికార కాంగ్రెస్ పార్టీకి షాక్..

- మాజీ ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక.
- అధికారం ఎవరికీ శాశ్వితం కాదన్న నాయకులు.
- ఆరుగ్యారెంటీలకు గ్యారెంటీ లేదని వ్యాఖ్య
- రానున్న రోజులు బీఆర్ఎస్ వే నని జోస్యం





పాలేరు ఆర్సీ, 13అక్టోబర్ (తరంగాలు) : పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి కొందరు గ్రామస్తులు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన టేకుమట్ల వీరబాబు, దూదిమట్ల నాగరాజు, నాయిన నాగరాజు తదితరులు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండుసంవత్సరాలుగా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ నేతలు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఆరుగ్యారెంటీల ఊసే లేదని, రైతులందరికీ రుణమాఫీ జరగలేదని, రైతుభరోసా అందలేదని తెలిపారు. అందుకోసమే రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తేనే ప్రతిఒక్కరికీ సంక్షేమం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామనాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు అధికారం ఉందని కేసులపాలు చేస్తున్నారని, అధికారం ఎప్పుడూ శాశ్వితం కాదని, కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధిచెప్పే రోజులు వస్తాయని తెలిపారు. రాజకీయాలను రాజకీయంగా చూడాలని, బెదిరింపులు, దౌర్జన్యాలతో కార్యకర్తలను వేధించడం సబబు కాదని హితవుపలికారు. రానున్న రోజులు బీఆర్ఎస్ వే నని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, బత్తుల వీరస్వామి, బొల్లికొండ వెంకన్న, బోలికొండ శ్రీకాంత్, ఆత్కూరి వీరబాబు, వీరబాబు, గ్రామ నాయకులు,

# పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ కుర్చీలు పంపిణీ..





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 13, తరంగాలు : సోమవారం మన లైన్స్ క్లబ్ సీనియర్ ఫాస్ట్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి విజితా రెడ్డి వారి మనవరాలు మహికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాళ్ల పూస పెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేయడం జరిగింది పాఠశాల పిల్లలకునోట్ బుక్కులు పెన్నులు మరియు అంగన్వాడి టీచర్లకు కుర్చీలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జోన్ చైర్మన్ మాధవ పెద్ది వెంకట్ రెడ్డి సీనియర్ లయన్స్ రంగారెడ్డి సీనియర్ లయన్ రావుల రవి చందర్ రెడ్డి ట్రెజరర్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి మాజీ గ్రామ సర్పంచ్ విజితా రెడ్డి గారురెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ గొర్రె వెంకన్న, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# పాలేరు హైడెల్ పవర్ ప్లాంట్ ను సందర్శించిన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ విద్యార్థులు







ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 13, తరంగాలు : పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పాలేరు మినీ హైడెల్ పవర్ ప్లాంట్ మరియు దాని పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ పర్యటన ద్వారా ఇంజినీరింగ్ కాన్సెప్ట్స్‌కు ప్రాక్టికల్ కనెక్షన్ ఏర్పడుతుంది, తద్వారా అకడమిక్ జ్ఞానం మరియు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ వ్యవస్థలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. పాలేరు జలాశయం ఆధారంగా పనిచేసే ఈ హైడెల్ పవర్ ప్లాంట్ సామర్థ్యం 2 మెగావాట్లు (2 ఎండబ్ల్యూ). ఈ ప్లాంట్ నీటి ప్రవాహం ద్వారా టర్బైన్ మరియు జనరేటర్ తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. విద్యార్థులు ఈ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ థియరీ కి ప్రాక్టికల్ అనుభవం కలిస్తేనే విద్యార్థి సంపూర్ణ ఇంజనీర్‌గా ఎదుగుతాడు అని,పరిశ్రమలో జరిగే ప్రాసెస్‌లను తెలుసుకోవడం ద్వారా ఇది భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని కళాశాల అధికారులు తెలిపారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్య అభివృద్ధి కోసం ఇటువంటి ఇండస్ట్రియల్ విజిట్లను తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులు పుస్తకాలలో ఉన్న సబ్జెక్టుకు తోడుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందవచ్చు అని మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిచ్చు కోవచ్చు అని అన్నారు. కళాశాల ఎలక్ట్రికల్ హెడ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి పద్ధతులు, టర్బైన్ పని విధానం, కంట్రోల్ ప్యానెల్ ఆపరేషన్స్ వంటి అంశాలపై అవగాహన పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ డా. వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, వివిధ విభాగాల అధిపతులు డా. చిరంజీవి, డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపక బృందం హరినాథ్, వసుంధర, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మి గౌడ్ కు పట్టు వస్త్రాలు, కాలుషం అందజేసిన అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 13, తరంగాలు : కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామంలో అన్నదాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీకి, నాకు అందేలా చేసిన దుర్గామాతకు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్,రాజు, మధుకర్,నరేందర్, విక్రమ్,శివరామకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య భౌతిక దేహానికి పాక్స్ చైర్మన్ కౌడగాని నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 13, తరంగాలు మృతుడి భౌతిక దేహానికి వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా నివాళు లర్పించారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దయ్యాల సోమయ్య ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న పాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతుడి భౌతికదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ప్రమర్శించి రూ 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ముప్పిడి రమేష్, సొల్తీ రాంబాబు, లక్ష్మణ్, అశోక్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం పెద్ద చెరువు తూమును పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



పర్వతగిరి, అక్టోబర్ 13, తరంగాలు : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం పెద్ద చెరువు ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము పూర్తిగా మునుకుపోయింది. దింతో వెనుక ఉన్న పంట పొలాలు నీట మునుగుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతను ఓదార్చిన పద్మా దేవేందర్ రెడ్డి



తరంగాలు న్యూస్ / హైదరాబాద్, అక్టోబర్ 13 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో బి ఆర్ యస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లు హాజరై జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత తన భర్త గోపీనాథ్‌ను తలుచుకొని కంటతడి పెట్టారు, భావోద్వేగానికి గురుయ్యారు. ఈ సమావేశానికి హాజరైన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాగంటి సునీతను ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని మాగంటి సునీతకు సూచించారు.

## కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 13, తరంగాలు : ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు. హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్




అధ్యక్షులు మరియు ముఖ్య నాయకుల నుండి సూచనలు, అభిప్రాయాలు మరియు ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు సేకరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్, ఈవి శ్రీనివాస్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయ







శ్రీ, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, 13 అక్టోబర్, తరంగాలు : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4, డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్



తక్షణమే స్పందించి వారి పిల్లలకు చారవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు,వాగులు, కాలువలు వ్యవసాయానికి ప్రాణాధారాలు

- ❖ ఇరిగేషన్ వ్యవస్థ బలోపేతం అయితేనే రైతు బలపడతాడు
- ❖ రైతులకు నీటి సరఫరా అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ❖ చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటా
- ❖ వడ్లకొండ గ్రామ చెరువు కట్టను బలోపేతం చేయుటకు మరియు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు
- ❖ చెరువులు,కుంటలు లేదా కెనాళ్లపై కబ్జా చేసి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి
- ❖ సాగునీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి
- ❖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 13, తరంగాలు : చెరువులు, వాగులు, కాలువలు వ్యవసాయానికి ప్రాణాధారాలు అవి సక్రమంగా సంరక్షించబడితేనే రైతు సుఖంగా ఉంటాడని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరా చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించడమే ప్రధాన లక్ష్యంగా హన్మకొండ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో సాగునీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, మరియు సేద్యానికి అవసరమైన నీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచిస్తూ, ప్రతి చెరువు, కుంట, వాగు పటమును సక్రమంగా అప్‌డేట్ చేసి, రాబోయే వర్షాకాలానికి ముందే మరమ్మతు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఇరిగేషన్ వ్యవస్థ బలోపేతం అయితేనే రైతు బలపడతాడు. కాబట్టి ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. చివరగా, ప్రజల భాగస్వామ్యంతో నీటి వనరులను కాపాడి, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి చెరువును శిఖం భూముల వరకు సర్వే చేయించి ఎటువంటి అక్రమ ఆక్రమణలు ఉండకుండా చూడాలి. వర్షాకాలం కారణంగా ఎక్కడైనా గేట్లు దెబ్బతిన్నా, కాలువలు తెగిపోయినా తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి. రైతులకు నీటి సరఫరా అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తదుపరి ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ప్రదేశిక పర్యటనలు నిర్వహించి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆదేశించారు.



వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వడ్లకొండ గ్రామ చెరువు కట్టను బలోపేతం చేయుటకు మరియు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం అవసరమని స్థానిక ప్రజలు సూచించడంతో, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి, వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రత్యేకంగా డి -8, డి -9 కెనాల్ కింద ఉన్న గ్రామాలకు నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, పూడిక తీయుట పనులను వేగవంతం చేసి రైతుల చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా చెరువులు, కుంటలు లేదా కెనాళ్లపై కబ్బా చేసి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యే హెచ్చరించారు. అధికారులు ఇలాంటి అక్రమాలపై నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఈఈ, డిఇలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గప్ చుప్ గా 'ఉపాధి' సోషల్ ఆడిట్..?

- కనీస సమాచారం లేకుండా 'ఉపాధి' తనిఖీలు
- ఒక్కరోజులో సగం మండలంలో గ్రామసభలు
- ఇదెలా సాధ్యం..? అంటున్న మండల ప్రజలు
- గ్రామానికి రెండు రోజులే గడువు..
- జాబ్ కార్డుల సర్వే, పనిప్రదేశాల, నర్సరీల సందర్శన, కొలతలు తీసేదెప్పుడు..?
- మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా సోషల్ ఆడిట్..
- ఎస్ఆర్పీ, బీఆర్పీ, టీఏ, ఏపీవోల మధ్య సయోధ్య..?
- కూసుమంచి మండలంలో ఉపాధిహామీ
- సామాజిక తనిఖీలలో విస్తుపోయే నిజాలు..









పాలేరు ఆర్సీ, 13అక్టోబర్ ( తరంగాలు) : పాలేరు ఆర్సీ, 13అక్టోబర్ ( తరంగాలు) : కూస-ుమంచి మండలవ్యాప్తంగా ప్రజలు లేకుండానే ఉపాధి హామీ సామాజిక తనిఖీ. కార్యక్రమాన్ని అధికారులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని మండల వ్యాప్తంగా చర్చనీయాంశం అవుతుంది. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలు గుట్టుచప్పుడు కాకుండా చక్కబెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎండలో మట్టి పని చేసిన వారి రిజిస్టర్ లోని దినములను మారుస్తూ ఉపాధి హామీ కూలీల పొట్ట కొడుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విధంగా ఉండగా సంవత్సరానికి ఒకసారి సామాజిక తనిఖీలో గత సంవత్సరం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారు. ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవినీతి అధికారులకు కొరడా ఝులిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఎంఎన్ఆర్ఈజీఎస్ రోడ్ల తనిఖీలెలా..?**

ఉపాధిపనుల నిర్వహణకు ఎక్కడా గ్రామ సభలు ఏర్పాటు చేయడంలేదని, దీంతో ఉపాధి పనుల సమాచారం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తెలియడంలేదని స్పష్టం అవుతుంది. కూసుమంచి మండల పరిధిలో పలు గ్రామాలలో సీసీ రోడ్లు ఉపాధిహామీ నిధులతో నిర్మించారు. వాటికి సంబంధించిన చెల్లింపులు, నిధుల మంజూరు, పనుల నాణ్యత తదితర వివరాలు సంబంధిత అధికారులు గోప్యంగా పరిశీలించడం వెనుక ఆంతర్యం ఏంటనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతుంది. పలు గ్రామాలలో ఉపాధి నిధులతో గ్రావెల్ రహదారులు నిర్మించాల్సి ఉంది. వాటన్నింటిపై తనిఖీ అధికారులు ఇచ్చే నివేదిక ఎలా ఉండనుందో మండలవ్యాప్తంగా ఆసక్తిని రేకిస్తుంది.

**ప్రసన్నం చేసుకునే పనిలో సిబ్బంది..**

ఉపాధి సామాజిక తనిఖీ కోసం మండలానికి వచ్చిన ఎస్ఆర్పీ, డీఆర్పీ (బీఆర్పీ, బ్లాక్ రిసోర్స్ పర్సన్)లను ఎఫ్ఏలు, టీఏలు, ఏపీవో స్థాయిలో ఎవరికి వారు ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు తేటతెల్లమవుతుంది. మండలంలో ఉపాధి సామాజిక తనిఖీ జరుగుతున్నట్లు కానీ, జరగనున్నట్లు కానీ సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో టీంలను దింపడం, షెడ్యూల్ ఖరారు చేసి నడీచప్పుడు కాకుండా గ్రామాలలో యాక్టివ్ జాబ్ కార్డుల తనిఖీ, పనిప్రదేశం సందర్శన, కొలతలు తీయడం, నర్సరీల పరిశీలన, మొక్కల లెక్కలు తీయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం అలు అనుమానాలకు తావిస్తుంది.

**'మమ' అనిపిస్తున్న ఎస్ఆర్పీ, బీఆర్పీలు..**

మండలంలోని ఒక్కో గ్రామంలో కనీసం ఏడునుంచి, పదిరోజులు జరగాల్సిన తనిఖీలను ఆడిట్ సభ్యులు గ్రామాలలో 'మమ' అనిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు నిత్యం ప్రజలతో మమేకమైన వారికే గ్రామం మొత్తం సర్వే చేయాలంటే కనీసం వారం రోజులు పడుతుంటే...గ్రామానికి కొత్తగా వచ్చే బ్లాక్ రిసోర్స్ పర్సన్ ఒకటి లేదా రెండు రోజులలో గ్రామంలోని జాబ్ కార్డులన్నింటినీ పరిశీలించి, పని చేసిన వ్యక్తులతో ముఖాముఖి కావడం, నాటిన మొక్కలన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించడం, నర్సరీల సందర్శన, పనిప్రదేశాల సందర్శన, కొలతలు తీయడం, సీసీ రహదారులు, గ్రావెల్ రోడ్ల పరిశీలన తదితర అంశాలకు సంబంధించి ఒక్కటి లేదా రెండు రోజులలో ఎలా సాధ్యం అవుతుందో..? ఎవ్వరికీ అంతుపట్టని సమస్యగా మారింది.

**ఏపీవో అప్పారావు వివరణ..**

గ్రామాలలో జరుగుతున్న సోషల్ ఆడిట్ కు సంబంధించిన వివరాలు ఏపీవో అప్పారావును వివరణ కోరగా...మీ పని మీరు చేసుకోండి...మా పని మేం చేసుకుంటాం...అని సమాధానం ఇవ్వగా..సరే గ్రామాలకు చేరిన టీంలకు సంబంధించిన షెడ్యూల్, కేటాయించబడిన టీం సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్ల లిస్ట్ ప్రింట్ ఇవ్వమని అడగగా ఇచ్చి...ఆతరువాత ఏపీవోనే స్వయంగా ఫోన్ చేసి టీం సభ్యులలో మహిళలు ఉన్నారు...మీరు వారికి ఫోన్ చేయవద్దు...అని సూచించడం, అదేంది సార్ మహిళలు ఉంటే సమాచారం తెలుసుకునేందుకేగా ఫోన్ చేసేది అని అనగా...మీ ఇష్టం.. అంటూ ఫోన్ పెట్టేయడం జరిగింది.

# శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమం




తరంగాలు న్యూస్ / బొమ్మలరామారం, అక్టోబర్ 13 : శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజ్ (ఘట్కేసర్) ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం తూముకుంట గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలోని అన్ని వీధులను శుభ్రపరిచి, చెత్తను తొలగించి, చెట్లు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ముందడుగు వేసారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రత, పచ్చదనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



తరంగాలు న్యూస్ / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13 : తెలంగాణ రాష్ట్ర తొలి శా-సనసభ స్పీకర్, ప్రస్తుత శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి 69 వ జన్మదిన వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా సంసన్ నారాయణపురం స్వర్ణకార సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మధుసూదనా చారి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించాలని స్వర్ణకార సంఘం తరపున కోరుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి, జిల్లా నాయకులు చోల్లోటి యాదగిరిచారి, రాచకొండ యాదగిరి చారి, కట్ల భాస్కరాచారి, రాచకొండ రామ్మూర్తి చారి, వజ్రాల వెంకటాచారి, కొండపర్తి వెంకటాచారి, సంబోజు సురేష్ చారి, కూరెళ్ళ జలంధర చారి, గుంటోజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు







పర్వతగిరి, అక్టోబర్ 13,తరంగాలు : మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పరామర్శించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన యువరైతు మద్దెల శ్రీను అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. అదే గ్రామానికి చెందిన పోస్టుమాస్టర్ బాల్య రాజు తండ్రి వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఇరువురి కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు.మద్దెల శ్రీను, బాల్య వెంకటయ్య కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని తెలిపారు.

**కల్లెడ గ్రామానికి నావంతు కృషి**

ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కల్లెడ గ్రామంలో ఉన్న సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. దానిలో ప్రధానంగా ముఖ్య రహదారి లో ఉన్న పురాతన బ్రిడ్జి శిథిలావస్థలో ఉందని స్థానికులు తెలుపగా వెంటనే అక్కడికి కాలినడకన వెళ్లి సంబంధిత అధికారులను చరవాణీలో సంప్రదించి నూతన బ్రిడ్జి కి సంబంధించిన ప్రణాళికకు అయ్యే ఖర్చులను సిద్ధం చేసే విధంగా మంత్రులను గతంలోని సంప్రదించామని ప్రస్తుతం అయ్యే ప్రణాళికను అందిస్తే అధికారులకు కావాల్సిన ప్రోసిడింగ్లను వెంటనే అందిస్తామని తెలిపారు. కల్లెడ చౌరస్తాలో నిలిచిన నీటిని చూసిన ఎమ్మెల్యే స్పందించి స్థానికులు ఇచ్చిన సమాచారంతో త్వరలో పరిస్థితిని చక్కదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల ముఖ్య నాయకులు మరియు కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్,జిల్లా కుమార్,వడ్లకొండ రమేష్, వడ్లకొండ ప్రసాద్, ముదురకోల ప్రసాద్,నక్కరాజు, చిరుత ప్రసాద్, చిరుత వీరయ్య , నీలం శ్రీనివాస్, ఆకారపు రాములు,బాల్య ఎర్రప్ప, గిద్ద రాజశేఖర్, ఆకారపు సారయ్య,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 48 ఫిర్యాదులు



తరంగాలు న్యూస్ / ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-15, ఇతర శాఖలు - 33, మొత్తం 48 దరఖస్తులు అందాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేకుండా రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని, పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్టేజ్ వారీగా పేమెంట్ అయ్యేలా చూడాలని, స్థానిక ఎన్నికల కోడ్ కు ముందు వచ్చిన లిస్ట్ ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని పిడి హౌసింగ్ అధికారికి సూచించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్ధ్యం పై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను ముందు ఉంచేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ప్రతి వారం సంబంధిత అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు పై, చేపట్టిన చర్యల పై కింది స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లేదా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని తెలిపారు. నెలకు ఒకసారి ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో చుక్కలను ఏ ఒక్కరినీ వదలకుండా ఇంటింటికి వెళ్ళి వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి - కల్లూరి మల్లేశం




తరంగాలు న్యూస్ / తుర్కపల్లి, అక్టోబర్ 13 : నవంబర్ 7, 8 తేదీల్లో రామన్నపేట మండల కేంద్రంలో జరిగే సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. తూటి వెంకటేశం అధ్యక్షతన సోమవారం జరిగిన సీఐటీయూ మండల కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న నూతన ఆర్థిక విధానాలు కార్మిక వర్గం శ్రమను నిత్యం దోచుకుంటున్నాయని, తద్వారా దోపిడీకి గురిచేస్తున్నాయని కల్లూరి మల్లేశం విమర్శించారు. కార్మికులకు వారి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాలని ఆయన ఉద్ఘాటించారు. కార్మికులను ఐక్యం చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్మిక పోరాటాలకు అన్ని వర్గాల కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, సీఐటీయూ నాయకులు గడ్డమీది నరసింహా, తూటి వెంకటేశం, తలారి మాతయ్య, బర్ల కృష్ణ, వల్లపు కనకయ్య, గోల్యా నాయక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలి

- ఇసుక మాఫియా ను అడ్డుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 13 : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద రూ. 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎం డి సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు

- మహిళ అత్యాచార ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 13 : నిందితులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తప్పవని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. మెదక్ జిల్లా కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడు-పాయల వద్ద మొదటి వంతెన సమీపం లోని వెంచర్‌లో జరిగిన మహిళా అత్యాచార సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సోమవారం స్వయంగా పరిశీలించారు. ఈ ఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, అత్యాచారానికి గురైన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితులను గుర్తించి పట్టుకునేందుకు వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, కుల్చారం ఎసై మోహినొద్దీన్ సిబ్బంది ఉన్నారు.

# ఏడు నెలలుగా అందని జీతాలు.. ఎలా బతకాలి..?

- 32 రోజులు గా నిరవధిక సమ్మె చేసిన పట్టించుకోని ప్రభుత్వం
- ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత




తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 13 : 32 రోజులు గా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏమిటని ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అందాలిసిన 7 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 32 రోజులు గా నిరవధిక సమ్మె చేసిన ఫలితం లేకపోయిందని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డెలీ వైజెస్ వర్కర్స్ కు జిల్లా వ్యాప్తంగా ఉన్న 44 మందికి 7 నెలల జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 212 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా 13 ట్రైబల్ హాస్టల్ లో పని చేసే 44 మంది సిబ్బంది ఉన్నామని గతంలో రూ. 13500 ఇచ్చిందని, కొత్త జీవో 64 ద్వారా తాము అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జివో ను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని రూ. 10400లు ఇస్తున్నారని, అది కూడా గత 7 నెలల నుండి జీతాలు ఇవ్వకుండా మమ్మల్ని పని చేయ-ంమంటే ఎలా చేయాలని, తక్షణమే పాత జివో ప్రకారం రూ. 13500 చొప్పున 7 నెలల జీతం ఇవ్వాలని, టైం స్కెల్ ఇవ్వాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.

# ఓటు చోరీ సంతక ప్రచారానికి భారీ స్పందన

## - ప్రజాస్వామ్య పరిరక్షణకు కూన పిలుపు







తరంగాలు న్యూస్ / కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 : ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత బలమైన ఆయుధమైన ఓటు హక్కు పరిరక్షణ కోసం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటు చోరీ సంతక ప్రచార సమావేశంకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి మద్దతు పలికారు. గాజులరామారంలోని సత్యగౌరి కన్వెన్షన్ హాల్ ఈ కార్యక్రమానికి వేదికైంది. ఈ సమావేశంలో శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఓటర్ల జాబితాలో జరిగే అవకతవకలు (ఓటు చోరీ) పై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్‌తో పాటు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ దృఢంగా అడ్డుకుంటున్నారని తెలిపారు. అందుకే రాహుల్ గాంధీకి మనం అందరం అండగా నిలబడాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది తిరుగులేని శక్తి అని, ఆ శక్తిని అంతం చేయడం ఎవరి తరం కాదని ఆయన స్పష్టం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీల సంకల్పంతోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాలను దేశం నలుమూలలా నిర్వహిస్తున్నట్లు కూన శ్రీశైలం గౌడ్ వివరించారు.

**ఒక్కరికి ఒక్క ఓటుపై అవగాహన**

ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, సెక్రటరీ విశ్వనాథన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ల నాయకత్వంలో ఈ ఓటు చోరీ సంతక ప్రచార సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే అనే అంశంపై నియోజకవర్గ ప్రజలకు సమర్థవంతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, సంక్షేమ సంఘాల నేతలు, యువజన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు



తరంగాలు న్యూస్ / సూర్యాపేట, అక్టోబర్ 13 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ఆదేశించారు. కలెక్టరెట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటి పై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో భూములకు సంబంధించి 20 ఫిర్యాదులు, డి పి ఓ 6, మున్సిపల్ కమిషనర్ 6, స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారికి 4, ఇతర అధికారులకు 21 ఫిర్యాదులు మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని, వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, హౌజింగ్ పిడి సిదార్థ, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిసిఓ పద్మ, డిఇఓ అశోక్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టీడెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబీలోకి నెట్టింది బిఆర్ఎస్ పార్టీ

## - మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 13: మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బిఆర్ఎస్ పార్టీ అప్పుల ఊబీలోకి నెట్టిందని, బిఆర్ఎస్ మోసాల పార్టీ అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ మండిపడ్డారు. తన వ్యక్తిగత కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గడిచిన 10 ఏళ్లలో 2014 నుండి 2023 వరకు రూ. 8 లక్షల కోట్ల అప్పు చేసిందని, బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి మోసం దళిత సీఎం, రెండవ మోసం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి ఐదు లక్షల 70 వేల ఇండ్లకు కేవలం 63000ఇండ్లు ఇచ్చి ప్రజలకు మోసం చేసిందన్నారు, రాష్ట్రం ఏర్పడగానే దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి పదవి కేసీఆర్ అలంకరించి దళితులందరికీ మోసం చేశారని ఆయన విమర్శించారు. దళిత బంధు 38వేల మందికి మాత్రమే ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదన్నారు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ. 3016లు చెప్పి ఇచ్చింది సున్నా మాత్రమే, ఇంటికో ఉ ద్యోగం, దళితులకు మూడెకరాల భూమి,మైనార్టీల రిజర్వేషన్ 12 శాతం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి పార్లమెంటులో ఉందని మైనార్టీలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ పని అయిపోయిందని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# హీరో రామ్ పై హీరోయిన్ భాగ్యశ్రీ ప్రశంసల వర్షం



కథానాయిక భాగ్యశ్రీ బోర్సే.. హీరో రామ్ పై ప్రశంసలు కురిపిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ సినిమా కోసం రామ్ పడిన కష్టం చూసి తాను ఆశ్చర్యపోయినట్లు భాగ్యశ్రీ తన పోస్టులో పేర్కొంది. "ప్రియమైన రామ్, 'సాగర్' పాత్రలో మీ మ్యాజిక్ అనుభూతి చెందడానికి ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం మీరు చేసిన కృషి, పడిన కష్టం నన్ను ఆశ్చర్యపరిచింది. 'ఆంధ్రా కింగ్ తాలూకా' మీ అభిమానులకు ఓ పెద్ద విజయాన్ని అందిస్తుంది" అంటూ ఆమె రాసుకొచ్చింది. ఈ ఒక్క పోస్టుతో సినిమా కోసం రామ్ ఎంతలా శ్రమించాడో ఆమె స్పష్టం చేసింది. అయితే, భాగ్యశ్రీ పోస్టుపై నెటిజన్ల నుంచి భిన్నమైన స్పందన వస్తోంది. సినిమా విడుదలకు ముందు హీరోయిన్ ఇలా హీరోను పొగడటం ప్రచారంలో ఓ కొత్త తరహా వ్యూహం అంటూ కొందరు కామెంట్లు పెడుతున్నారు. 'స్కంద', 'ది వారియర్' వంటి చిత్రాలు నిరాశపరచడంతో 'ఆంధ్రా కింగ్ తాలూకా'తో రామ్ ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలగా ఉన్నాడు. మహేశ్ బాబు. పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ సినిమా నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది.

యువ కథానాయకుడు రామ్ పోతినేని నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా'. వరుస పరాజయాల తర్వాత రామ్ ఈ సినిమాపైనే పూర్తి ఆశలు పెట్టుకున్నాడు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఈ క్రమంలో, చిత్ర




# అఖండ 2 కోసం పండిట్ మిశ్రా బ్రదర్స్‌ను రంగంలోకి దింపిన తమన్



తెరపై నందమూరి బాలకృష్ణ తాండవం చేస్తూ శత్రు సంహారం చేస్తుంటే, నేపథ్యంగా గంభీర స్వరంలో వినిపించే సంస్కృత శ్లోకాలు ప్రేక్షకుల్లో ఉ గ్ర ా త ల ా గి ం చే అనుభూతిని కలిగిస్తాయి. అదే అనుభూతిని మళ్లీ పునరావృతం చేయడానికి సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ సన్నద్ధమవుతున్నారు.

'అఖండ 2: తాండవం' సినిమా కోసం తమన్ ప్రత్యేకంగా పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదర ద్వయాన్ని రంగంలోకి దింపారు. సంస్కృత శ్లోకాలు, వేదమంత్రాల పఠనంలో నిష్ణాతులైన వీరి స్వరాలు సినిమాలోని బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌కి ఆధ్యాత్మికత, మహిమాన్వితత కలగజేస్తా-యన్న నమ్మకంతో తమన్ ఈ ప్రయత్నం చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది.

బాలకృష్ణ కథానాయకుడిగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆధ్యాత్మికతతో కూడిన యాక్షన్ విజువల్ స్పెక్టకిల్‌గా తెరపైకి రానుంది. సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ భారీ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమర్పకురాలు ఎం. తేజస్విని నందమూరి.

సినీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమన్ స్వరంలో శక్తిమంతమైన సంగీతం, మిశ్రా బ్రదర్స్ వేదోచ్చారణలు, బోయపాటి దర్శకత్వ దృక్పథం కలిసి ఈసారి బాక్సాఫీస్ వద్ద మరో అఖండ స్థాయిలో తాండవం చేయబోతున్నాయని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# దీపికా పదుకొణె డిమాండ్ లో తప్పు లేదు – 'అర్జున్ రెడ్డి' బ్యూటీ షాలినీ పాండే

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె లేవనెత్తిన '8 గంటల పని' విధానంపై చర్చ జోరుగా సాగుతోంది. ఈ నిబంధన కారణంగా ఆమెకు కొన్ని పెద్ద సినిమా అవకాశాలు చేజారాయన్న వార్తల నేపథ్యంలో, యంగ్ హీరోయిన్ షాలినీ పాండే దీపికాకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆమె చేస్తున్న డిమాండ్‌లో ఎలాంటి తప్పు లేదని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో షాలినీ పాండే మాట్లాడుతూ, "ఆ ప్రాజెక్టుల విషయంలో తెరవెనుక ఏం జరిగిందో నాకు తెలియదు. కానీ ఒక నటిగా దీపిక అంటే నాకు ఎంతో ఇష్టం. నేను స్కూల్‌లో ఉన్నప్పటి నుంచి ఆమెను చూస్తున్నాను. ఆమె ఒక గొప్ప నటి" అని అన్నారు. అంతేకాకుండా, దీపిక చాలా ధైర్యవంతురాలని, తనకు అవసరమైన దాని గురించి నిర్భయంగా మాట్లాడుతుందని ప్రశంసించారు. "ఆమె ధైర్యం వల్లే ఈరోజు నటీనటులు మానసిక ఆరోగ్యం గురించి బహిరంగంగా మాట్లాడగలుగుతున్నారు. మేము కూడా మనుషులమే, మాకు కూడా విరామం అవసరం. ఆమె కోరుకుంటున్నది ఆమెకు దక్కాలి. అందులో తప్పేముంది?" అని షాలినీ పాండే ప్రశ్నించారు.



# వారిది ఒక్కొక్కరిది ఒక్కో స్టయిల్ - ప్రియమణి



ప్రముఖ నటి ప్రియమణి... బాలీవుడ్ అగ్రనటులు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగణ్, మనోజ్ బాజ్‌పేయీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురూ వారి వారి జోనర్లలో సూపర్‌స్టార్లని, అయితే ఒక్కొక్కరి పనితీరు పూర్తి భిన్నంగా, ఎంతో విలక్షణంగా ఉంటుందని ఆమె అన్నారు. ఇటీవల ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను పంచుకున్నారు. స్టార్ హీరోలతో పనిచేసిన అనుభవం గురించి అడిగిన ప్రశ్నకు ప్రియమణి స్పందిస్తూ, "వారికి వారే సూపర్‌స్టార్లు. ఒక్కొక్కరి వర్కింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. నా కెరీర్ ప్రారంభంలోనే అంతటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మళ్లీ అవకాశం వస్తే తప్పకుండా వారందరితో కలిసి పనిచేయాలని ఉంది," అని తన మనసులోని మాటను బయటపెట్టారు. వారు ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డారని, వారి విజయాలకు వారు పూర్తిగా అర్హులని ప్రియమణి కొనియాడారు. వారికి ఎల్లప్పుడూ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రియమణి ఇటీవలే అట్లీ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'లో షారుఖ్ ఖాన్‌తో కలిసి లక్ష్మి అనే కీలక పాత్రలో నటించారు. అలాగే, భారత ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'మైదాన్' చిత్రంలో అజయ్ దేవగణ్‌కు జోడీగా కనిపించారు. ఇక మనోజ్ బాజ్‌పేయీతో కలిసి ఆమె నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ ఎంతటి ఆదరణ పొందిందో తెలిసిందే. ఇందులో ఆమె పోషించిన సుచిత్ర తివారీ పాత్రకు మంచి పేరు వచ్చింది. త్వరలో రాబోతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' సీజన్‌లో కూడా ప్రియమణి తన పాత్రలో మళ్లీ కనిపించనున్నారు.

# కొత్త ఇంటిపై సమంత ఆసక్తికర పోస్ట్

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది. అనారోగ్యం నుంచి కోలుకుని కెరీర్‌లో దూసుకెళ్తున్న ఆమె, తాజాగా కొత్త ఇంట్లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా గృహప్రవేశ వేడుకను నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన అభిమానులతో పంచుకోగా, అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వేడుకలో సమంత ఎరుపు రంగు సంప్రదాయ వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. పూజలో ఎంతో ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఆమె ఫొటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నుదుట కుంకుమతో ఉన్న ఆమె లుక్ నెట్టింట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'ఫొటో డంప్' అనే పేరుతో ఆమె పోస్ట్ చేసిన ఈ చిత్రాల్లో కొత్తింటి అందాలు, పూజా కార్యక్రమాలతో పాటు తన జిమ్ వర్కౌట్ క్లిప్స్‌ను కూడా జతచేశారు. కేవలం ఫొటోలను పంచుకోవడమే కాకుండా, సమంత తన జీవిత దృక్పథాన్ని తెలియజేస్తూ ఒక ఆసక్తికరమైన క్యాప్షన్‌ను కూడా రాసుకొచ్చారు. "నేను ఆలోచించేది, చెప్పేది, చేసేది ప్రతీది నా ఉన్నతమైన స్వభావానికి గౌరవమిచ్చేలా ఉండాలి. ఇప్పుడు అదే నేర్చుకున్నాను, ఇకపై అలానే చేయగలనని ఆశిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. ఈ క్యాప్షన్ ఆమె అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మయోసైటిస్ నుంచి కోలుకున్న తర్వాత సమంత కెరీర్‌లో కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించిన ఆమె, నిర్మాతగా కూడా కొత్త అవతారం ఎత్తారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించి, 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇదే బ్యానర్‌పై 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. త్వరలో 'రక్త్ బ్రహ్మాండ్' అనే హిందీ వెబ్ సిరీస్‌లో కూడా ఆమె కనిపించనున్నారు. మొత్తంగా ఈ కొత్త ఇల్లు ఆమె జీవితంలో సరికొత్త విజయాలకు నాంది పలుకుతోందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.





Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com